# సామెతల కథలు

సశ్రీ



# సామెతల కథలు

రచన : **సశ్రీ**

**శ్రీ షణ్ముఖేశ్వరి ప్రచురణలు**

అరండల్ పేట, విజయవాడ - 2.

**SAMETHA KHADALU**

Written by :
**SASRI**

© PUBLISHERS

Ist Edition :
September, 2004

Price : **50-00**

Cover Design & Type Setting :
**MADHULATHA GRAPHICS,**
Arundalpet, Vijayawada-2/
Ph. : 2434320 p.p.

Printed At :
**Spandana Offeset Printers**
Vijayawada-2.

Published by :
**Sree Shanmukheswari Prachuranalu**
28-3-49, Sanjeevaiah Colony,
Arundelpet, Vijayawada - 520 002
Ph : 0866-2434320 (O)
Cell : 94401 72936

# సామెతల కథలు

## అనువుకాని చోట అధికులమనరాదు



భారత యుద్ధం భీకరంగా జరుగుతోంది. కర్ణుడు రణరంగం లోకి సింహంలా దూకాడు. శల్యుడనే వాడు రథం నడుపుతున్నాడు. కర్ణుడి అలసట తీర్చే నెపంతో కాకి–హంస కథను చెప్పాడు శల్యుడు. వద్దు వద్దంటూనే ఆసాంతం విన్నాడు కర్ణుడు.

కథ గొప్పతనం అలాంటిది... రాజులైనా కథకి తలూపాల్సిందే... ఆబాల గోపాలానికి ఇష్టమైన ఒకే ఒక పదార్ధం 'కథ'. కథల్లోని నీతి మనుషుల్ని మార్చగలదు. ఈ చెవితో విని ఆ చెవితో కథని వదిలేసేవారు కొందరుంటారు... చెప్పిందంతా బుర్ర కెక్కించుకునేది కొందరే ... వాళ్ళే ఉత్తములౌతారు.

అసలు కథకి వద్దాం. ఓ నగరంలో వ్యాపారి ఉన్నాడు. అతను చేసిన మంచి పనులకి లెక్కా పత్రం లేదు.

కొడుకులు కూడా అంతా దయామయులయ్యారు. ఒకనాడు కాకిపిల్ల కనిపించింది వాళ్లకి..."వెధవ కాకి....పాడుకాకి.... నల్లకాకి...." అంటూ చీదరించుకోలేదు.... చేరదీసారు వాళ్ళు... వేళకింత తిండి పడేస్తున్నారు. అది కూడా తాము తిన్న అన్నం లోంచి నేతి ముద్దల్ని తీసి దానికి ఆహారంగా వేసేవారు.

తెగ తిని బలిసిందా కాకి. తనని తాను పదేపదే చూసుకునేది. ఆ చుట్టుపక్కల ఎక్కడా తనలాంటి లావుపాటి కాకి లేదని విర్రవీగేది.

తన అదృష్టానికి ఎపుడూ పొంగిపోయేది. తోటి కాకులతో కలిసేది కాదు. పొద్దస్తమాను ఆ వ్యాపారి ఇంటి దగ్గరే తచ్చాడేది. అడ్డమైన ప్రతీది తినేది... దానికి బాగా కొవ్వు పట్టింది.

ఆసామి కొడుకులు నదీ తీరానికి వెళ్లారు. కాకి కూడా వాళ్ళతో పాటే వెళ్ళింది.

అక్కడ దానికి హంసలు కనబడ్డాయి. తనను కాదని వారు హంసను పెంచుకుంటారేమోనని తత్తరపడింది.

వ్యాపారి కొడుకులు తామెంత పొరపాటు చేసామా అనుకున్నారు. చూడముచ్చటగా ఉన్నాయి హంసలు. కన్నార్పకుండా హంసల్నే చూస్తున్నారు నదిపై భలే ఎగురుతున్నాయి అవి.

ఒడ్డుకు వచ్చేటపుడు వాటి రెక్కల చప్పుడే వినిపించటం లేదు. అంత సున్నితమైన శరీరం వాటిది.

ఆ ఒడ్డూ పొడవూ తెగ నచ్చింది వ్యాపారి కొడుకులకి. ఎలాగైనా హంసను పట్టుకుందామని అనుకున్నారు. ఇంటికి తీసుకుపోయి పెంచుకోవాలనుకున్నారు.

అసలు చేతికి చిక్కటం లేదు హంస.

హంసల వెనకే పరిగెడుతున్నారు. వాటితో ఉంటే కాలమే తెలీటం లేదు.

ఏదైనా పక్షుల్లో హంసల్ని మించిన జాతి లేనే లేదనిపించింది వాళ్లకి. హంసల్ని పెంచుకోని తాము ఎంత బీదవారో అర్థమైంది.

పాలని-నీళ్లని హంస ఎలా వేరు చేస్తుందబ్బా అని అచ్చెరువొందారు వారు. నలదమయంతుల్ని కలిపిన హంసలు మామూలు పక్షులు కావనిపించింది.

కాకికి కుళ్లుమోతు తనం, ఉక్రోషం పొడుచుకొచ్చాయి. తన యజమానులు దృష్టిలో తానొక గొప్ప పక్షిగా ముద్ర పడాలని గంగ వెర్రులెత్తింది.

హంసలకి పోటీగా ఎగరటం మొదలుపెట్టింది. సముద్రం పైన ఎగురుతోంది. అలా పైపైకి వెళ్లింది ఊపిరాడనంత పనయింది.

కిందికి వచ్చేసిందా కాకి... మరో హంస ఎగురుతుంటే దాని వెనకే ఎగిరింది. సంద్రం చాలా పొడవుగా ఉంది. హంస సునాయాసంగా ఎగురుతూ ఉంది.

దాని వెనకే కాకి రొప్పుతోంది. అవ్వకు మనమడు ఆవులింత నేర్పితే ఎలా? నక్కెక్కడా? నాగలోకమెక్కడ?

ఇహ ఎగరలేక నీటిలో పడబోయింది. దాన్ని కాపాడి ఒడ్డున పడేసి పైపైకి ఎగిరిపోయాయి హంసలు... కాకికి బుద్ధొచ్చింది.

# దురాశ దుఃఖానికి చేటు

**మ**నిషికి కోరిక ఉండాల్సిందే కానీ మరీ అసాధ్యమయిన కోరికలకి మనిషి బానిసైతే జీవితం నరకమౌతుందని ఓసారి విదురుడు దుర్యోధనునితో అన్నాడు.

దురాశ ప్రాణాంతకమంటూ ఈ కథ చెప్పాడు విదురుడు. అనగనగా అడవిలోని పల్లె అది.

పెద్దగా మనుషులెవరూ ఆ అడవిలో లేరు. అడవిలో తిరిగొచ్చినవారంతా చూపు కోల్పోతున్నారు.

ఓ పాతికమంది వరకూ అంధులయ్యారు. వానాకాలంలోనే ఇది జరిగింది. వీళ్లంతా ఒక చోటు తిరుగుతున్నపుడు వాన కురిసింది. ఎత్తయిన చెట్ల నుంచి పాల వంటిదేదో ఆ వానలో కలిసి కళ్లలో పడింది.

అంతే పూర్తిగా కంటి చూపు పోయింది. రెండూ కళ్ళూ కనబడక ఎటూ కదల్లేక యిక్కట్లు పడుతున్నారు.

ఆ పల్లెపెద్ద కొండగుహకి కొందరిని పంపారు. ఆ గుహలో తేనెపట్టు ఉంది. తీపి మధురంగా ఉండే తేనె అదని, అది కొంచెం తాగినా కొన్ని రోజులదాకా ఆకలి వేయదని తాతలు చెప్పగా విన్నాడాయన.

ఆ తేనెని తాగిస్తే తిరిగి చూపు వస్తుందని అక్కడి వారి నమ్మకం. అది అంత తేలిక కాదు... లోయలు దాటి, ఎత్తయిన కొండలెక్కి, గుబురుచెట్టు దాటుకుని కానీ అక్కడికి చేరుకోలేం.

తీరా చేరగానే ఆ తేనెపట్టు దగ్గర కాపలాగా పెద్ద తాచుపాములు. ఆ వెళ్ళినవారిని తాచుపాముల్ని వెంటపడి చంపిన అనుభవం ఉంది.

కొందరు లెక్క చేయకుండా తేనె పట్టున్న తావుకి వెళ్ళారు. గుహలోకి వారు వెళ్ళారో లేదో ఎక్కడినించి వచ్చాయో డజన్లకొద్దీ తాచుపాములు చుట్టుముట్టాయి. అందిన చోటల్లా కాట్లు వేసాయి. ఒక్కడు కూడా బతికి బయటపడలేదు.

# ఎముక లేని నాలుక ఏమైనా పలుకుతుంది

అనగనగా ఓ బాపడు... పుట్టుకతో గుడ్డివాడు. పైగా బ్రహ్మచారి. పెళ్ళి పెటాకులు లేకపోవటానికి అతను కటిక దరిద్రుడవటం ఓ కారణం.

చేతిలో చిల్లిగవ్వలేదు కానీ అయ్యగారివి గొంతెమ్మ కోరికలు. ఎపుడూ ఊహల్లో తేలిపోతుంటాడు.

అగ్రహారంలో బతుకుబండి ఈడ్చేస్తున్నాడు. సాపాటుకెటూ లోటు లేదు. ఎవరో ఒకరు సమయానికింత ముద్ద పడేస్తున్నారు.

తాను పేదవాడిగా పుట్టినందుకు బాధలేదు వాడికి. గుడ్డివాడైనందుకు విచారంలేదు. తనకింకా పెళ్ళి కాలేదనే వాడి దిగులు. 'నాకేం తక్కువ... రెండుకళ్లే లేవు కాని.... ' అంటుంటాడు.

'కళ్ళే కదా మనిషికి అందం... చూపే కదా శక్తి' అని ఎవరైనా అంటే ఒక పట్టాన ఒప్పుకోడు.

ఒంటికన్ను రాజుగారిమీద పద్యాలు అల్లి కవులు పొగుడుతుంటారు కానీ తన గురించి ఎవరూ పట్టించుకోరేం అని వాడి అక్కసు.

నీకు దేవుడు కనబడితే ఏం కోరుకుంటావ్ ? చూపా... డబ్బా, వధువా...? అని సాటి కులస్తులు ఎగతాళికి దిగారు.

'ముందు మీరేం కోరుకోవాలో ఆలోచించి ఉంచుకోండి అని నవ్వేవాడు.

అస్తమానూ అదే ప్రశ్న వేసేవారు... ఓ రకంగా ఏడిపించేవారంతా.

ఆ ప్రశ్నకి ఇంకో రకంగా జవాబివ్వాలనుకున్నాడు. అమ్మాయిని కోరుకుంటే చూపులేక ప్రయోజనం లేదు...పోనీ చూపు కావాలనుకుంటే డబ్బు లేక బతకలేదు...ఏది ముఖ్యం అన్న దానికి అన్నీ అవసరమే అని సమాధానపడ్డాడు.



జవాబు ఎట్టకేలకు తయారైంది. 'నా మనవడు దానధర్మాలు చేస్తుంటే కళ్లారా చూడాలని ఉంది.' అనేది వాడి మాట. భార్య ఉంటేనే గాని మనవడు రాడు... దరిద్రం పోతేనే కానీ ధర్మాలు చేయలేం.. కళ్ళుంటేనే కాని ఇవన్నీ చూడలేం.'

ఇలాంటిదే మరో కథ చూద్దాం.

అనగనగా ఓ బీదవాడు. చాలా కాలం పెళ్ళి చేసుకోకుండా గడిపాడు. వెనకటికి కుచేలుడనే వాడు వివాహం చేసుకుని గంపెడు సంతానంతో పడరాని పాట్లు పడిన వైనం ఎలాగో తెలిసింది.

గుడ్డిదైన తల్లి కొడుక్కీ, తనకీ చేదోడువాదోడుగా ఉంటుందని కోడలిని తెచ్చుకుంది. ఆ రకంగా బ్రహ్మచారిగా ఉండాలనుకున్న ఆ బీదవాడి కోరిక నెరవేరలేదు.

మూలిగే నక్కపై తాటిపండు పడినట్టు ఎంత కాలానికీ ఆ కోడలుపిల్లకి పిల్లలు కలుగలేదు. మనవళ్ళతో మనవరాళ్ళతో ఇల్లు కళకళలాడుతుందని ఆశించిన ఆ గుడ్డి తల్లికి నిరాశే ఎదురయింది.

కాలం భారంగా గడుస్తోంది. పీత కష్టాలు పీతవి అని సరిపెట్టుకుంటూ వస్తున్నారు. ఎంత చెట్టుకి అంత గాలి అనుకుందా తల్లి.

ఎవరో అమ్మలక్కలు అడిగారు. ఏం కోరుకుంటున్నావని... మనం అనుకున్నామని అన్నీ జరుగుతాయా అందామె. మనసులో మాత్రం కోరిక ఒకటుంది. 'బంగారు ఉయ్యాలలో నా మనవణ్ని కళ్ళారా ఎపుడు చూస్తానో కదా' అనుకునేది.

అంటే పేదరికం పోవాలన్నమాట. కోడలు సంతానవతి కావాలి. ఆ తల్లికి చూపు రావాలి. ఈ మూడింటిని చక్కగా మిళితం చేసి గొప్ప కోరిక కోరుకుంది. గొంతెమ్మ కోరికలు అంటే ఇవే... నెరవేరే వీల్లేని కోరికలన్నమాట.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sametala+Kathalu**

* * *